క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



గోవిందరావుపేట: మండలంలోని చల్వాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పస్రా ఎస్సై కమలాకర్ పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో మట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఆర్థిక సాయం



గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా గ్రామానికి చెందిన బండ సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ శనివారం పరామర్శించి, రూ.5 వేలు, 50 కేజీల బియ్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటుందని అన్నారు. బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న, దేపాక కృష్ణ, ఏనుగు సునీత, పంగ శ్రీను, శ్రీనివాస్, సుమలత, కిరణ్, సాంబయ్య, నారాయణ తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



గోవిందరావుపేట: మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి కి చెందిన బోడ మోహన్ ఇటీవల చల్వాయికి బైక్ మీద వెళ్తుండగా ఫోన్ పడిపోయింది. వెంటనే మోహన్ పస్రా పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోగా ఎస్సై కమలాకర్ స్పందించి సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ అశోక్ సాయంతో ఫోన్‌ను రికవరీ చేసి శనివారం బాధితుడికి అందజేశారు.

ఫేక్ నంబర్ ప్లేట్ లారీల పట్టివేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దులపల్లి క్రాస్ వద్ద ఫేక్‌నంబర్ ప్లేట్ తగిలించి ఇసుక రవాణా కోసం వస్తున్న ఖాళీ లారీలను ఎస్సై చక్రపాణి శుక్రవారం రాత్రి పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పలుగుల 7వ క్వారీ వైపునకు ఖాళీగా రెండు లారీలు వస్తుండగా ఆపి ధ్రువీకర పత్రాలు తనిఖీ చేయగా అందులో లారీ నంబర్ (టీఎస్ యూడీ 2678) ఫేక్ నంబర్ కాగా చేస్ నంబర్‌లో తేడా గమనించారు. ఒరిజినల్ నంబర్ (టీఎస్ 08యూడీ 2777)గా చూపించినట్లు తెలిపారు. మరోలారీ (టీఎస్ 05యూ 1818)ఫేక్ నంబర్ కాగా, ఒరిజినల్ నంబర్ (టీఎస్ 07యూఎన్ 6688) అని చూపించారని అన్నారు. డ్రైవర్లను వెంటనే అదుపులోకి తీసుకుని విచారించగా ఫేక్ నంబర్ ప్లేట్ తగిలించి ఇసుక రవాణాకు వచ్చినట్లు తెలిపారు. వికారాబాద్‌కు చెందిన మహమూద్, రాజయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఫేక్ నంబర్ ప్లేట్ తగిలించి ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరిత్యా కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

కాపర్‌వైర్ చోరీ

కాటారం: మండలంలోని గంగారం శివారులోని చల్లపల్లిలో శ్రీనివాస్‌కు చెందిన పంట పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెల్లవారుజామున చోరీ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి దుండగులు కాపర్ వైర్ ఎత్తికెళ్లినట్లు శ్రీనివాస్ తెలిపారు. శ్రీనివాస్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పరామర్శ



చిట్యాల: మండల కేంద్రానికి చెందిన కొడెల నర్సయ్య, ముచినిపర్తి గ్రామానికి చెందిన కందికొండ జంగలయ్య, చల్లగరిగకు చెందిన కొల్లూరి బాబు, సమ్మయ్య, తిర్మలాపూర్‌కు చెందిన కానుగుల ఐలమ్మ, వరికోల్‌పల్లికి చెందిన సింగణవేన కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం పరామర్శించి ఓదార్చారు. వారి వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, నాయకులు క్రాంతి కుమార్‌రెడ్డి, తౌటం నవీన్, పిట్ట సురేష్, శరత్ ఉన్నారు.

ప్రయాణం.. ప్రయాస

వర్షాలకు దెబ్బతిన్న జాతీయ రాహదారి

- గాడీలు పడి ప్రమాదకరంగా ఉన్న రోడ్డు
- మలుపుల వద్ద తరుచూ ప్రమాదాలు



జలగలంచ బ్రిడ్జి వద్ద ఒర్శుతున్న మట్టి



హైవే రోడ్డుపై గాడీలు



తాడ్వాయి జలగలంచ మధ్యలో మలుపు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: పస్రా నుంచి ఏటూరునాగారం వరకు జాతీయ రహదారిపై ప్రమాదపు అంచున ప్రయాణం చేయాల్సిన దుస్థితి. హైదరాబాద్ నుంచి ఛతీస్‌గఢ్ వరకు రెయింబవళ్లు వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. కొద్ది నెలల క్రితం కురిసిన వర్షాల వరదలకు పస్రా తాడ్వాయి మధ్యలో లవ్వాల స్టేజీ సమీపంలో జలగలంచ బ్రిడ్జి రోడ్డు దెబ్బతిన్నడంతో సంబంధిత అధికారులు మరమ్మతు చేపట్టిన వాహనాల తాకిడికి దెబ్బతిన్నది. ఇసుక లారీలు వేగంగా వెళ్లడంతో బ్రిడ్జి వద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఎన్‌హెచ్ ఇంజనీరింగ్ అధికారులు శాశ్వత రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదని వాహనాదారులు ఆరోపిస్తున్నారు. జలగలంచ బ్రిడ్జి వద్ద రోడ్డుకు ఇరువైపులా పోసిన మట్టి జారీ పోయి ప్రమాదకరంగా మారింది. ఇసుక లారీలు, ఎదైనా వాహనాదారులు రాత్రి సమయంలో ఆదమరిచి నడిపతే ప్రమాదంలో చిక్కుకోక తప్పెలా లేదు. బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని వాహనాదారులు విమర్శిస్తున్నారు.

అడుగడుగునా హైవేపై గాడీలు

తాడ్వాయి నుంచి ఏటూరునాగారం వరకు జాతీయ రహదారి అడుగడుగున గాడీలు పడ్డాయి. తాడ్వాయి నుంచి ఏటూరునాగారం వరకు 17 కిలోమీటర్ల మేర ఇసుక లారీల తాకిడికి లారీల రెండు టైర్ల అంచు వరకు సుమారుగా రెండించుల మేరకు గాడీలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఏటూరునాగారం వైపు నుంచి పస్రా వైపు కూడి వైపున రోడ్డు గాడీలు పడి ప్రమాదకరంగా మారింది. చికటి పడితే ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. తాడ్వాయి నుంచి 11 కిలోమీటర్ దూరంలోని మైలురాయి వద్ద గుట్ట మలుపు చాలా డెంజర్‌గా ఉంది. ఎదురెదురుగా వచ్చే వాహనాలను మలుపు తిరిగి దగ్గరకు వచ్చే వరకు కనిపించవు. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలతోపాటు మేడారానికి వచ్చే భక్తుల వాహనాలు గుట్ట మలుపు వద్ద అదుపు తప్పి గుట్టను ఢీకొన్న ఘటనలు చాలా ఉన్నాయి. లవ్వాల స్టేజీ దాటిన తర్వాత కిలోమీటర్ దూరంలోని మలుపు కూడా ప్రమాదకరంగా ఉంది. అధికారులు వాహనాదారులకు సూచికగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వలన కొంత మేరకు ప్రమాదాలను నివారించవచ్చని వాహనాదారులు అభిప్రాయ పడుతున్నారు.

గాడీలను తొలగించాలి



హైవే రోడ్డుపై ఏర్పడిన గాడీలను తొలగించాలి. ఏటూరునాగారం నుంచి తాడ్వాయికి ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో వస్తుండగా గాడీలపై వాహనం వెళ్లడంతో స్కిడ్ అయి కింద పడుతున్నారు. అధికారులు గాడీలు తొలగించి మరమ్మతులు చేయాలి.

– హంటర్ శ్రీనివాస్, తాడ్వాయి

మెరుగైన వైద్యసేవలు అందించండి

- డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు

ములుగు : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని, ముఖ్యంగా పర్యవేక్షకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు సూచించారు. జిల్లాకేంద్రంలోని వైద్య శాఖ సమావేశ మందిరంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పవన్‌కుమార్, శ్రీకాంత్, రణధీర్‌తో కలిసి సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలతో శనివారం ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో సూపర్‌వైజర్లు నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్దిష్టమైన ప్రణాళికతో కింది స్థాయి ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. బుధ, శనివారాల్లో వ్యాధి నిరోధక టీకాలు కోసం వచ్చే వారికి ముందుగానే సమాచారం అందించాలని చెప్పారు. టీకాలపై ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులను ఎప్పటికప్పుడు గుర్తించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు.అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాన్ని వచ్చేఏడాది ఫిబ్రవరి వరకు పూర్తి చేయాలన్నారు. టీబీ వ్యాప్తి చెందకుండా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. సమీక్షలో మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, ఏఎంఓ దుర్గారావు, డీపీహెచ్‌ఎంఓ శకుంతల, డీపీఎంలు సాంబయ్య, సంజీవరావు, సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారులు వెంకట్‌రెడ్డి, సాంబయ్య, నాగేశ్వర్‌రావు, మెడిసిన్ స్టోర్ ఇన్‌చార్జ్ వినోదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిని సర్వే చేయాలి



సర్వేను పరిశీలిస్తున్న సర్దార్ సింగ్



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

వాజేడు: మండలంలో ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా సర్వే చేయాలని మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్ ఎన్యుమరేటర్లకు సూచించారు. శని వారం మండల పరిధిలోని పేరూరు, ధర్మవరం గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును ఎంపీఓ శ్రీకాంత్ నాయుడుతో కలిసి పరిశీలించారు. అలాగే తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ వాజేడు, నాగారం, కొంగాల, జగన్నాథపురం జరుగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వేకు సహకరించాలని గ్రామస్తులకు తెలిపారు.

‘నేతకాని’లు ఐక్యపోరాటానికి సిద్ధం కావాలి



లక్ష్మీపురంలో నినాదాలు చేస్తున్న నేతకాని కులస్తులు

గోవిందరావుపేట: నేతకాని కులస్తులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర నేతకాని కులస్తుల రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్ ఆర్పీఎస్) అధ్యక్షుడు కావేరి చిన్నికృష్ణ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపురంలో గాందెర్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎస్‌ఆర్పీఎస్ అధ్యక్షుడు చిన్నికృష్ణ, ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య హాజరై మాట్లాడారు. నేతకాని కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉండి ఉమ్మడి పోరాటాలు చేయవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే నేతకాని కులాన్ని కేటగిరి–ఏలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పోడు సాగుభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలను కల్పిస్తూ జనాభా ప్రతిపాదికన నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని నేతకాని కులం ఎస్సీ కులాల కంటే చాలా అట్టడుగు స్థానంలో ఉన్నామని, ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తుల పై ఆధారపడి జీవిస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని తెలిపారు. పోడు వ్యవసాయ భూములకు హక్కు పత్రాలు లేక ఎంతో కొంత ఉన్న భూమికి బ్యాంక్ రుణం మంజూరు కాక, ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ అందడం లేదన్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా కన్వీనర్ సునార్కని శ్యామ్, ఉపాధ్యక్షుడు దుర్గం సంపత్, రాష్ట్ర సాంస్కృతిక ఇన్‌చార్జ్ జాడి మూగన్న, జిల్లా అధ్యక్షుడు దికొండ నరసింగరావు, ప్రధాన కార్యదర్శి పోశయ్య, నాయకులు మావూరి వెంకటయ్య, జిమిడ శ్రీనివాస్, దామోదర్, సత్యం, పెద్ద మల్లయ్య, హన్మయ్య, చందర్ రావు, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, మోహన్, సమ్మయ్య, రామకృష్ణ, బాబు, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతం

- రామాలయంలో కిక్కిరిసిన భక్తులు



రామాలయంలో సత్యనారాయణస్వామి వ్రతం చేస్తున్న భక్తులు

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శనివారం సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలను ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 75 జంటలు వ్రతంలో పాల్గొనగా ఆలయ కమిటీ తరఫున ఉచితంగా పూజా సామగ్రి అందజేశారు.అర్చకులు నాగేశ్వరావు శర్మ, మణికంఠ శర్మ శాస్త్రోక్తంగా పూజను జరిపించి సత్యదేవుడి కథలను భక్తులకు వినిపించారు. పూజ అనంతరం వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ అన్నదానం చేశారు. అంతేకాకుండా యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ–లక్ష్మి దంపతులు వ్రతం నోముకున్న దంపతులకు నూతన వస్త్రాలు, గాజులు, కుంకుమను అందజేశారు. కమిటీ నిర్వాహకులు తాడూరి దీనబంద స్వామి, పెండ్యాల సంతోష్, కత్తెర శ్రీను, బాల్య ప్రసాద్, ఇర్సవడ్ల భిక్షపతి, చెన్న రాంబాబు, మంచోజు వెంకటేశ్వర్లు ఇర్సవడ్ల సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జ్వాలా తోరణం..

మండల కేంద్రంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి వేడుకల సందర్భంగా శుక్రవారం రాత్రి జ్వాలా తోరణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జ్వాలా తోరణం నుంచి దాటితే దుష్టశక్తులు, కష్టాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. శివాలయానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్వాలాతోరణం దర్శనం చేసుకున్నారు.



జ్వాలాతోరణం కింది నుంచి వస్తున్న అర్చకులు

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాయలంలో ఈ నెల 18న జాతీయ ఉపాధిహామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు 18 పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ చేసిన నివేదికను చర్చించనున్నట్లు తెలిపారు.

మహిళపై కేసు

కాళేశ్వరం: లోన్ ఇప్పిస్తానని మోసం చేసిన హనుమకొండ జిల్లా పరకాల గ్రామానికి చెందిన రుద్రమ రజని అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రూ.10లక్షల లోన్ ఇప్పిస్తానని, పది మంది గ్రూప్ సభ్యులు కావాలని, మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన 9 మందిని గ్రూప్ సభ్యులుగా చేర్చుకొని ఒక్కొక్కరి దగ్గర రూ.3వేలతో మొత్తం రూ.27 వేలను రెండు నెలల క్రితం తీసుకుంది. వారి వద్ద డబ్బులు తీసుకొని 2 నెలలు కావస్తున్న లోన్ ఇప్పించకపోవడంతో మోసపోయామని గ్రూప్ సభ్యులు గ్రహించి, 9 మంది సభ్యులలో ఒకరైన చింతకుంట్ల నాగమణి శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు మోసం చేసిన మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలంలోని సూరవీడుకు గ్రామానికి చెందిన రాజేష్ ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. కాగా, ఆర్థిక సాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేల విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు చెక్కును మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో కాంగ్రెస్ నాయకులు శనివారం మాజీ జెడ్పీటీసీ పాయం రమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, నాయకులు గార్లపాటి రవి, రమేష్, యాలం సాయి, రాజు ఉన్నారు.

బిర్సాముండా జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

వాజేడు: ఆదివాసీల ఆరాధ్యుడు బిర్సాముండా 150వ జయంతి వేడుకలను శనివారం మండల పరిధిలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. బిర్సాముండా ఆదివాసీ పోరాట యోధుడని బ్రిటీష్ సైన్యంపై తిరగబడి ఆదివాసీ చట్టాల కోసం పోరాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దెబోయిన భద్రి, చేలె నాగేంద్ర ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, యశోద, పవన్, సాయి, రాంబాబు తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న అధికారులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బీసీ మల్లిగూడెం గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు శనివారం జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ, ఒయాసిస్ ఆర్ఫాన్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లను జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి శిరీష చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు చంద్రకళ, ఎయాసీస్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు ఒద్దిరాజు చంద్ర ప్రకాశ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

డాక్టర్ అందుబాటులో లేక108లో ప్రసవం



శిశువును చూపిస్తున్న సిబ్బంది

ఏటూరునాగారం: వెంకటాపురం(కె) మండల కేంద్రానికి చెందిన గర్భిణి గందారి స్వప్నకు పురిటి నొప్పులు రావడంతో ఏటూరునాగారంలో ప్రభుత్వ ఆస్పత్రికి శుక్రవారం అర్ధరాత్రి తీసుకువచ్చారు. కాగా, ఆస్పత్రిలో డెలివరీ చేసేందుకు గైనకాలజిస్ట్ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ములుగు ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు గర్భిణి భర్త మల్లికార్జున్ తెలిపారు. కాగా, 108 అంబులెన్స్‌లో ములుగు తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవం అయిందని పేర్కొన్నారు. ఈఎంటీ పర్వతాల రాజు, పైలెట్ రాజు కలిసి చాకచక్యంగా డెలవరీ చేయడంతో శిశువు జన్మించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గొప్ప వైద్యులుగా రాణించాలి



తెల్లకోటు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి అర్బన్: వైద్య విద్యార్థులు జీవితంలో గొప్ప వైద్యులుగా రాణించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన వైద్య విద్యార్థులకు నిర్వహించిన తెల్ల కోటు వేడుక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్యులు, వైద్య విద్యార్థులు ధరించేటువంటి తెల్ల కోటు రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతను సూచిస్తుందని అన్నారు. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు వైద్య విద్యార్థులు శ్రీకారం చుట్టాలని సూచించారు. వైద్యులు ధరించే తెల్ల కోటు సేవా గుణం, నిబద్ధతకు ప్రతీక అని అన్నారు. తెల్లటి కోటు కృషి, అంకితభావం, అభిరుచిని సూచిస్తుందన్నారు. వైద్య వృత్తి నైపుణ్యం, నైతికత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్ ఉన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని పెద్ద గొళ్లగూడెం గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం ఎస్సై రుద్రారపు హరీశ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసి ధ్రువీకరణ పత్రాలు ఉన్నయ లేనిది పరిశీలించారు. ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలను నడుపవద్దని హెచ్చరించారు. వాహనాల్లోని ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.